

## కేటీఆర్‌ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ

మహ్మదాబాద్, ఆగస్టు 15: మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉమ్మడి గండీడ్ మండల వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ హైదరాబాద్‌లో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ తనను ఆప్యాయంగా పలుకరించారని బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న ప్రతి కార్యకర్తకు భవిష్యత్‌లో సుముచితస్థానం ఉంటుందని తెలిపారని ఈశ్వరయ్య గౌడ్ తెలిపారు.

కేటీఆర్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్

## సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ముందుకు..

- నారాయణపేటలో జెండా ఎగరేసిన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి




నారాయణపేట పరేడ్ మైదానంలో మాట్లాడుతున్న గుర్నాథ్‌రెడ్డి

నారాయణపేట, ఆగస్టు 15: జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. అంతకుముందు కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, ఎస్పీ యోగేశ్‌గౌతమ్, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఉండేవిధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీల పథకాల ద్వారా అనతికాలంలోనే రాష్ట్రం అద్భుత విజయాలు సాధిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్, అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లింగయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జెండా పండుగ

నారాయణపేట, ఆగస్టు 15: పట్టణంలో 78వ స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా జరుపుకొన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలో, బార్ అసోసియేషన్ ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్‌రఫీ, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్ గౌతమ్ జెండాను ఎగురవేశారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న విజయ్‌సాగర్



కలెక్టర్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్




నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి



నారాయణపేట టౌన్: ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన



నారాయణపేట టౌన్ : జాగిలం చేస్తున్న సాహస ప్రదర్శన

## అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఆగస్టు 15: బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలపై దేశంలో మొదటిగా స్పందించింది కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. ఊట్కూర్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. సమావేశంలో నా యకులు లక్ష్మిరెడ్డి ఉన్నారు.



దివ్యాంగులకు స్కూటీలు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**దివ్యాంగులకు స్కూటీలు..**

దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మక్తల్‌కు చెందిన స్వాతికి, నర్వ మండలం పాతర్చేడ్ కురువ వెంకటమ్మ, మాగనూరు మహాదేవమ్మకు స్కూటీలు అందజేశారు. అనుగొండ గ్రామ కురుమ నరసమ్మ, మక్తల్ నర్సింహకు రూ.50వేల చెక్కులు అందజేశారు. బుధవారం రాత్రి మక్తల్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే రాత్రి బస చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### తిరుమలలో జైనల్లీపూర్ వాసుల భజన

పాలమూరు, ఆగస్టు15: మహబూబ్‌నగర్ జైనల్లీపూర్ గ్రామంలోని శ్రీశాంతి ముఖ ఆంజనేయస్వామి భజన బృందం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో గురువారం అఖండ హరినామ సంకీర్తనలో ఆఖండ భజన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భజన సభ్యులు బాబునాయక్, పెద్దరాజు, లాలు, సున్నాల, శ్రీనివాసులు, గంజి ఆంజనేయులు, గోవర్ధన్, ఎల్పటి మన్యం, రోడ్డ నర్సింహులు, బాలరాజు, గొడుగు యాదయ్య, రాజు, విష్ణువర్ధన్, తుల్జానాయక్, సాకేత్ పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీ: వ్యక్తి మృతి

జడ్చర్ల, ఆగస్టు 15: జడ్చర్ల 44వ జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి(27) మృతి చెందినట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. జడ్చర్ల ఫ్లైవర్‌పై కర్నూల్‌కు వెళ్లే చివరలో 44వ జాతీయ రహదారిని దాటుతుండగా కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి

మరికల్, ఆగస్టు 15: మండలంలోని మద్వార్ గ్రామానికి చెందిన రైతు బిజ్వార్ ఆంజనేయులు ఎద్దు గురువారం హనుమన్న పొలంలో కరెంట్ వైర్ తగిలి మృతి చెందింది. దాని విలువ రూ.50వేలు ఉంటుందని రైతులు తెలిపారు.

**చిరుత దాడిలో..**

ధన్వాడ, ఆగస్టు 15: మండలంలోని కొండ్రోనిపల్లిలో గురువారం ఉతయం చిరుతదాడిలో నవాజ్ రెడ్డి అనే రైతుకు చెందిన లేగదూడ చిరుతపై దాడి చేయడంతో మృతి చెందిందని తెలిపారు. ఈ విషయమై ఫారెస్టు అధికారి మల్లేశ్వరి ఫిర్యాదు చేసినట్లు రైతు తెలిపారు. లేగదూడ విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# అన్ని వర్గాలకు సమన్యాయం

- మహబూబ్‌నగర్ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

- మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఘనంగా 78వ భారత స్వాతంత్ర్య వేడుకలు
- స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ




ప్రసంగిస్తున్న రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మహబూబ్‌నగర్‌లో జాతీయ జెండా ఎగురవేసి జెండాకు వందనం చేస్తున్న డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఆగస్టు 15: ప్రజలకు పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించేలా తమ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 78వ భారత స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గురువారం ఆయన మహబూబ్‌నగర్‌లోని పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు కంకణం కట్టుకున్నదన్నారు. మహాలక్ష్మి పథకం కింద 83.33లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీనిద్వారా ఆర్టీసీకి రూ.40.32కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో 4లక్షల 50వేల గృహాలు నిర్మించుకున్నామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు నిర్మించనున్నామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అర్హులైన లక్షా 90,682మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గృహజ్యోతి పథకంలో 1,19,834 మందికి జీరో బిల్లులు జారీ చేశామన్నారు. రాజీవ్‌ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.10లక్షల వరకు పెంచామన్నారు. రైతు రుణమాఫీలో భాగంగా మొదటి, రెండో విడుతలో రూ.440 కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లాను ప్రగతిలో మరింత ముందుకు నడిపించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతేకాక ఆయా శాఖల అభివృద్ధిని తెలియజేసి విధంగా రూపొందించిన శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఆయా శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సైతం మంత్రి సందర్శించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, మహబూబ్‌నగర్, దేవరకద్ర శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి, అధికారులు



మహబూబ్‌నగర్ కలెక్టరేట్: మహబూబ్‌నగర్‌లోని పరేడ్ మైదానంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన



మహబూబ్‌నగర్ అర్బన్: మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఎగరేస్తున్న నర్సింహులు



మూసాపేట: అడ్డాకుల రెవెన్యూ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు, నాయకులు



మద్దూర్ తాసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న తాసీల్దార్ మహేశ్‌గౌడ్



భూత్పూర్: మున్సిపాలిటీ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్



మరికల్: సీఐ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ రాజేందర్‌రెడ్డి




దేవరకద్రలో కాంగ్రెస్ నాయకులు తలకిందులుగా ఎగురవేసిన జాతీయ జెండా



రాజాపూర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### నువ్వెంత.. మరి నువ్వెంత!

- నారాయణపేటలో జిల్లా సారథుల ఎదుటే ఉన్నతాధికారుల గొడవ
- గంటల వ్యవధిలో ఒకరు బదిలీ

నారాయణపేట, ఆగస్టు 15 : వారు ఉన్నత చదువులు చదువుకున్న వారు.. పైగా ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న వారు. ఒకే శాఖలో పని చేస్తున్నారు. ఒకరు ఒక విభాగానికి అధిపతి కాగా, ఇంకొకరు మరో శాఖకు చెందిన అధికారి. కానీ ఒకరంటే ఒకరికి పడదు. ఇంకేముంది ఇద్దరి మధ్య తీవ్ర వైరం నెలకొంది. చివరకు బుధవారం ఆ శాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో ఏకంగా పెద్దస్థాయి అధికారులు ఉండగానే నువ్వెంత అంటే నువ్వెంత అనే స్థాయిలో బండ బూతులు తిట్టుకున్నట్లు తెలుస్తున్నది. దీంతో ఈ సంఘటన జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే గొడవ పడిన వారిలో ఒక విభాగం అధికారిని ఉన్నతాధికారులు బదిలీ చేసి, ఆయన స్థానంలో మరో ఉద్యోగిని కూడా నియమించినట్లు సమాచారం. ఇదంతా పెద్దస్థాయి అధికారుల ముందే జరగడంతో అక్కడ ఉన్నవారు ఆశ్చర్యానికి గురైనట్లు తెలిసింది.

### అధికారుల పనితీరుపై ఆగ్రహం



భూత్పూర్ రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ రాజుతో వాదనకు దిగిన ప్రజాప్రతినిధులు

భూత్పూర్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య ది నోత్సవ వేడుకల సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనానికి ఆహ్వానం లేకపోవడంతో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బాల కోటీ, రామకృష్ణలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జెండావిష్కరణ సమయం కన్నా ముందే జెండాను ప్రత్యేకాధికారి ఆవిష్కరించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు వస్తుండగానే జెండాను ఆవిష్కరించారు. ఈ విషయంపై తాసీల్దార్ రాజుతో వాదనకు దిగారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఉద్దేశ పూర్వకంగానే అధికారులు వ్యవహరించినట్లు వారు ఆరోపణలు చేశారు. ఈ విషయంపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

### ఆర్మీజవాన్లను సన్మానించిన నాయకులు

మరికల్, ఆగస్టు 15: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాంగా ఆర్మీలో పని చేసిన జవాన్‌లను గురువారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీరామ్, నరేష్ గౌడ్, సురేందర్ గౌడ్, వేణుగోపాల్, ఎల్లప్ప, రాజేశ్, రమేశ్, మహేశ్, బన్నీ నిఖిల్ పాల్గొన్నారు.



జడ్చర్ల మండలం కిష్టంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి



జడ్చర్లలోని బాదేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మిడ్జిల్ తాసీల్దార్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేస్తున్న అధికారులు



దేవరకద్ర: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేసి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎస్సై తిరుపాజీ పోలీసులు

## మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డికి ఘన నివాళి

- నివాళులర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే





చిట్టెం నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి ఘాట్‌ల వద్ద నివాళులర్పిస్తున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి తదితరులు

ధన్వాడ, ఆగస్టు 15: స్వాతంత్ర్య సమరయోధుడు, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, ఆయన తనయుడు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి ఘాట్‌ల వద్ద మహబూబ్‌నగర్ ఎంపీ డీ.కే.అరుణ, నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నారాయణ పేటజిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి, చిట్టెం కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిట్టెం కుటుంబ సభ్యులు రుక్మిణి, విద్యావతి, సువర్ణ, సురేఖ, చిట్టెం చాణక్యరెడ్డి, సాయిరెడ్డి, అభిజీత్‌రెడ్డి, జిల్లాలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.